1. చెదరిపోయిన గొఱ్ఱనై – దొడ్డికిఁబోవ – [1]ముదములేనివాడనై = మృదుమధురంపు నీ – [2]నాదమా లించక కర్త – [3]కొదిఁగి యుండక మూఢ – హృదయుఁడనైతి ॥నిడుగో॥

2. దూరంబునకుఁబోతిని – జనకుని కృపా – సారంబుఁ [4]గొననైతిని = [5]కారు మూర్ఖపుపిల్ల – గా సంచరించినా – [6]కూరిమి యిలుఁబాసి – దారి దొలగిపోతి ॥నిడుగో॥

3. తనదు గొఱ్ఱెను జూచెను – బోయఁడు తండ్రి – తనశిశువును గాంచెను = కనికరమెదలో నిం – డినవారలై నన్ను – వన [7]గిరికటకాదు – లను వెంబడించిరి ॥ఇడుగో॥

4. ప్రాణావసర మప్పుడు – యేకాకినై – క్షీణించియున్నప్పుడు = [8]త్రాణార్థమగు [9]నెనరు – త్రాళ్లతో ననుగట్టి – నాణెంబుగాఁదెచ్చి – నన్ను రక్షించెను ॥ఇడుగో॥

5. చెదుగు మెకములవల్లను – బాధలనొంది – కడుమలినమై యుండను = కడిగి గాయములన్ని – గట్టి శుభ్రముచేసి – [10]తడయక నాయింట – నిడి నెమ్మది యొసంగె ॥నిడుగో॥

6. ప్రభుయేసు నా బోయఁడు – యీతఁడె భూమి – [11]నభము లేలెడి [12]రాయఁడు = శుభమైన తనదివ్య – [13]శోణిత మొసఁగియ – [14]విభుఁడు ప్రేమించి దీ – వించి స్వస్థముఁజేసె ॥నిడుగో॥

7. నన్ను దొడ్డిని బెట్టెను – పోయినగొఱ్ఱె – తెన్ను వెదకిపట్టెను = సన్నంపు పచ్చిక – యున్న జీవనపూట – లున్నఁ గల్గెడిచోట్ల – నన్నుంచి రక్షించె ॥నిడుగో॥

8. నేను మూర్ఖపుగొఱ్ఱెనై – లోబడకుంటి – మానసమున వెఱ్ఱినై = పూని యిప్పుడు కాచే – వాని శబ్దము ప్రేమ – తో నాలింపుచు దొడ్డి – నానందముననుందు ॥నిడుగో॥

9. చెడ్డబిడ్డనై యుంటిని – యిటునటుబోవ – [15]నెడ్డెతనముఁ గొంటిని = [16]మెడ్డులేకిపుడు ప్రే – మింతు నా ప్రియజనకు – దొడ్డ శబ్దము వాంఛిం – తును ముక్తి [17]నిలయంబు ॥ఇడుగో॥

– పురుషోత్తము చౌధరి

---

[1]సంతోషము. [2]శబ్దము. [3]లోబడి. [4]పుచ్చుకొను. [5]మోట. [6]ప్రేమగల ఇల్లువిడిచి. [7]పర్వతప్రక్కలు. [8]బలమైన. [9]ప్రేమ. [10]ఆలస్యముచేయక. [11]ఆకాశము. [12]రాజా. [13]రక్తము. [14]ప్రభువు. [15]మోటతనము. [16]ఆటంకము. [17]నివాసము.



## 164 ఆశ్చర్యకరమగు క్రీస్తు ప్రేమ

రా – ఆనందభైరవి (చాయ: ఈలాటిదా యేసు ప్రేమ) తా – కురురుఝంపె

ఈయనా యేసు రక్షకుడు – తన – దాయమని రక్షింపఁ – దలఁచెనా నన్ను – నీయనా యేసు రక్షకుఁడు = ఆయాసమగు నొక్క మోపు – నే – మోయలేకుండ నా – మూపుపై నుండ – శ్రేయ:కరపు సిలువఁజూపి – నాకు – హాయి నిచ్చెను భార – మంత వెదలించి ॥యీయనా॥

1. దురితాత్ముఁడని త్రోయకుండ నన్నుఁ – బరిశుద్ధుఁడా యేసు – ప్రభుఁడు కరుణింప = ధరణిలో నిది మహాద్భుతము – నే – మరుతునా యీ ప్రేమ – మరణమౌ దాఁక ॥ఈయనా॥

2. ఓపఁగూడని దుష్కృతంబుల్ – నేను – తేపతేపకుఁ జేసి – ద్వేషినై యుండఁ = గోప మింతైన రానీక – నన్నుఁ – గాపురుషుఁ డని తాను – ఖండింపఁ డాయె ॥నీయనా॥

3. మనస్తమో గుణము లెడబాపెన్ – నా – దినకరోదయ మట్లు – దీప్తిమది మించెన్ = తన పాదములఁ జాడ లబ్బెన్ – సదా – వినుతి కెక్కిన వాని విమలాత్మ వెలుఁగు ॥నీయనా॥

4. హతుఁ డయ్యె నాయేసు నాకై – దు – ర్గతి తొలఁగి నాకు మో – క్షమే గల్గు కొఱకు = అతి దయాదీర్ఘశాంతుండే – దైవ – సుతుఁ డని యెఱిగితి – శోధింపఁగాను ॥ఈయనా॥

5. దీవింపఁదగు నతని సిలువ – నా – జీవాంతమగు దనుక – చెలఁగి మోయుచును = ఈ వసుంధర జనుల కెల్ల మీరు – సేవించుఁ దేసునని – చెప్పి చాటుదును ॥ఈయనా॥

– మిక్కిలి నమూయేలు

## 165 యేసుని నిరుపమాన ప్రేమ

రా – ఆనందభైరవి తా – అట

ఈలాటిదా యేసు ప్రేమ – నన్ను = తూలనాడక తనదు – జాలి జూపినదా ॥ఈలాటిదా॥

---

[1]చుట్టము. [2]భూలోకమందు. [3]దుష్క్రియలు. [4]మాటి మాటికి. [5]చంపఁబడినవాడు.